Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10


సోమవారం, జూలై 7, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## పోంజీ స్కామ్.. ఫాల్కాన్ గ్రూప్ సీఈవో అరెస్ట్

బ్యాంకుల కంటే అధిక వడ్డీ ఇస్తామని ప్రజలను మోసం చేసి వేల కోట్ల పోంజీ స్కామ్‌కు పాల్పడిన సంస్థ సీఈవోని పోలీసులు ఎట్టకేలకు అదుపులోకి తీసుకున్నారు. ఫాల్కన్ గ్రూప్ సీఈవో ఫాల్కన్ గ్రూప్ సీవోఓ ఆర్యన్ సింగ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ట్రాన్సిట్ వారెంట్ ద్వారా పోలీసులు తెలంగాణకు తరలిస్తున్నారు. ఈ సందర్భంగా ఫాల్కన్ కేసు దర్యాప్తు కొనసాగుతుందని సీఐడీ చీఫ్ చారు సిన్హా తెలిపారు.





# నేడు ఢిల్లీకి సీఎం రేవంత్

పలువురు కేంద్ర మంత్రులను కలిసి ప్రాజెక్టులకు నిధులు కోరే అవకాశం

వీలైతే పార్టీ పెద్దలనూ కలిసే చాన్స్..

రేపు రాత్రికి తిరిగి హైదరాబాద్‌కు రాక

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ఢిల్లీ వెళ్లనున్నారు. ఉదయం రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించిన తర్వాత ఆయన ఢిల్లీ వెళ్తారని సీఎంవో వర్గాల ద్వారా తెలిసింది. ఇందుకోసం పలువురు కేంద్ర మంత్రుల అపాయింట్‌మెంట్లను సీఎంవో కోరింది. ఈ పర్యటనలో భాగంగా పలు రాష్ట్ర ప్రాజెక్టులకు సంబంధించి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రులను సీఎం కలిసి కోరుతారని.. వీలునుబట్టి పార్టీ పెద్దలను కూడా కలిసే అవకాశముందని తెలుస్తోంది. తిరిగి ఆయన మంగళవారం రాత్రికి హైదరాబాద్‌కు చేరుకుంటారని సమాచారం.

### సీఎంతో 45 నిమిషాలపాటు మంత్రి సురేఖ భేటీ

అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదివారం సీఎం రేవంత్‌ను కలిశారు. తన కుమార్తె సుస్మితా పటేల్‌తో కలిసి జూబ్లీహిల్స్‌లోని క్యాంపు కార్యాలయానికి వెళ్లిన ఆమె.. రేవంత్‌తో దాదాపు 45 నిమిషాలపాటు సమావేశమయ్యారని సమాచారం. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా రాజకీయాలు, పార్టీ నేతల వ్యవహార శైలి, తమపై వచ్చిన ఫిర్యాదులకు సంబంధించి సీఎంతో చర్చించారు. అలాగే తన కుమార్తె రాజకీయ భవిష్యత్తు గురించి కూడా సీఎంతో మంత్రి మాట్లాడారని తెలియవచ్చింది.

# పరిహారం దాతృత్వం కాదు.. బాధ్యత


సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్‌నాథ్

పునరావాసాన్ని ఆర్థిక లావాదేవీగా చూడొద్దు

డిజిటల్ దుష్ప్రభావాలపై కఠిన చట్టాలు రావాలి

'వాయిస్ ఫర్ వాయిస్ లెస్' కార్యక్రమంలో ప్రసంగం

కార్యక్రమంలో పాల్గొన్న ఏసీజే జస్టిస్ సుజోయ్‌పాల్, న్యాయమూర్తులు



హైదరాబాద్: లైంగిక బాధితులైన చిన్నారులకు అందించే పరిహారం దాతృత్వం కాదని.. అది బాధ్యతని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్‌నాథ్ స్పష్టం చేశారు. డిజిటలైజేషన్ దుష్ప్రభావాలను ఎదుర్కొనేందుకు బలమైన చట్టాలు రూపొందించాలన్నారు. ఆన్‌లైన్ గ్రూమింగ్, సైబర్ బెదిరింపులు, లైంగిక వేధింపులు సవాళ్లు విసురుతున్నాయని.. వాటిపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. దీర్ఘకాలిక సంరక్షణ అందించే కుటుంబ, సమాజ మద్దతు వ్యవస్థలను నిర్మించాలని సూచించారు. పోలీసులు, ప్రాసిక్యూటర్లు, వైద్యులు, మనస్తత్వవేత్తలు, న్యాయాధికారులు.. సానుభూతి, సున్నితత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. బలహీనులు, అవసరమైన వారికి రక్షణగా నిలిచి.. ప్రతి చిన్నారికి జవాబుదారీగా ఉండాలని కోరారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగిన

(మిగతా 2వ పేజీలో)



## రైతులు బాగుంటే ఓర్వలేకపోతున్నారు

### ::: హరీష్‌పై ఉత్తమ్ ఫైర్

హైదరాబాద్: కాంగ్రెస్ పాలనలో రైతులు బాగుంటే బిఆర్ఎస్ నేతలు ఓర్వలేకపోతున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. నిరంతరం రాష్ట్రంలో రైతులను మోసం చేయాలని, రైతులను ఆందోళనకు గురి చేయాలని బీఆర్ఎస్ కుట్రలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ కుట్రపూరితమైన అబద్ధాలు ప్రచారాలు చేస్తోందని, రైతాంగం, ప్రజలు వారి చర్యలను గమనిస్తున్నారని ఆదివారం ఒక ప్రకటనలో ఆయన వివరించారు. పంటలు వేసేటప్పుడు రైతులను ఆదుకునే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానిదని, ప్రతి పంట సీజన్‌లో

(మిగతా 2వ పేజీలో)

# కొనసాగుతున్న ఇంజనీరింగ్ కౌన్సెలింగ్

ఈసారి 3 కొత్త యూనివర్సిటీలు

కాలేజీల్లో అందుబాటులోకి 720 కొత్త సీట్లు

వెబ్ ఆప్షన్లు ప్రక్రియ ప్రారంభం



హైదరాబాద్: రాష్ట్రంలో 171 ఇంజనీరింగ్ కాలేజీల్లో మొత్తం 1,07,218 సీట్లు కన్వీనర్ కోటాలో 76,795 ఇంజనీరింగ్ సీట్లు ఉన్నాయని సాంకేతిక విద్యాశాఖ వెల్లడించింది. ఈసారి మూడు కొత్త యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలల్లో అదనపు సీట్లు అందుబాటులోకి వచ్చాయి. పాలమూరు యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో కొత్తగా 180 సీట్లు అందుబాటులోకి రాగా, శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో 240 సీట్లు, ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ తెలంగాణ కాలేజీలో 300 సీట్లు అందుబాటులోకి వచ్చాయి. ఈ విద్యాసంవత్సరం 21 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీల్లో 5808 సీట్లు అందుబాటులోకి వచ్చాయి. 9 జెఎన్‌టియుహెచ్ కాలేజీల్లో 3210 సీట్లు అందుబాటులో ఉండగా, ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని రెండు కాలేజీల్లో 630 సీట్లు, 2 కెయు ఇంజనీరింగ్ కాలేజీల్లో 780 సీట్లు, ఒక మహాత్మాగాంధీ వర్సిటీ కాలేజీలో 240 సీట్లు, ఒక జెఎన్ఎఎఫ్ఎయు కాలేజీలో 160,2 ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం కాలేజీలో 45, పివి నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీకి చెందిన ఒక కాలేజీలో 23 సీట్లు అందుబాటులో ఉన్నాయి. 23 యూనివర్సిటీ కాలేజీలు,

(మిగతా 2వ పేజీలో)



## నీళ్ల విలువ తెలియని వ్యక్తులా మన నాయకులు

### ::: హరీష్‌రావు ఫైర్

తెలంగాణభవన్: నీళ్ల విలువ తెలియని నాయకులు తెలంగాణలో పాలన చేస్తున్నారని మండిపడ్డారు మాజీ మంత్రి హరీష్ రావు. కాళేశ్వరం బటన్ నొక్కితే నీరు వచ్చే పరిస్థితి ఉన్నా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. మోటర్లు ఆన్ చేయని పక్షంలో రైతులతో కన్నెపల్లి వైపు కదులుతామని హరీష్ రావు హెచ్చరించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ..'కేసీఆర్ ముఖ్యమంత్రిగా

(మిగతా 2వ పేజీలో)



## 'వందేభారత్'కు త్రుటిలో తప్పిన పెను ముప్పు

:: తాళ్లపూసపల్లి సమీపంలో ఎద్దును ఢీకొన్న రైలు

# ఎలాన్ మస్క్ కొత్త పార్టీ..

ది అమెరికా పార్టీ పేరిట ఏర్పాటు

ప్రజలకు తిరిగి స్వేచ్ఛను కల్పించడమే లక్షమని ప్రకటన

రిపబ్లికన్, డెమోక్రాట్లకు ప్రత్యామ్నాయంగా పార్టీ ఆవిర్భావం

అమెరికా రాజకీయాలపై బిగ్ బ్యూటిఫుల్ బిల్లు ఎఫెక్ట్





## ఘనంగా దలైలామా జన్మదిన వేడుకలు

ప్రపంచవ్యాప్తంగా వెల్లువెత్తిన పుట్టినరోజు శుభాకాంక్షలు

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

సోమవారం,
జూలై 7, 2025



## 'వందేభారత్'కు త్రుటిలో తప్పిన పెను ముప్పు

**:: తాళ్లపూసపల్లి సమీపంలో ఎద్దును ఢీకొన్న రైలు**

కేసముద్రం: విశాఖపట్టణం నుంచి హైదరాబాద్ వస్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు త్రుటిలో పెను ముప్పు తప్పింది. ఆదివారం తాళ్లపూసపల్లి, కేసముద్రం రైల్వే స్టేషన్ల మధ్య 428/11 కిలోమీటరు వద్ద రంగాపురం గేటు సమీపంలో అప్‌లైన్‌లో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ వెళుతుండగా అకస్మాత్తుగా ఎద్దు పట్టాపైకి వచ్చింది. రైలు స్పీడ్‌గా మహబూబ్‌నగర్ జిల్లావస్తుండడంతో ఎద్దును ఒక్కసారిగా ఢీకొనడంతో ఇంజన్ ముందుభాగం తీవ్రంగా దెబ్బతిన్నది. దీనితో కొన్ని నిమిషాల పాటు రైలు నిలిచిపోయింది. ఎద్దును రైలు బలంగా ఢీకొనడంతో ముందు క్యాటిల్‌గార్డ్ పూర్తిగా ధ్వంసమై ట్రాక్ పక్కన పడింది.

## ఎలాన్ మస్క్ కొత్త పార్టీ..

### ది అమెరికా పార్టీ పేరిట ఏర్పాటు

వాషింగ్టన్ డిసి: అమెరికా ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ మాజీ మిత్రుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ అమెరికా పార్టీ అనే రాజకీయ పార్టీని ఆవిష్కరించారు. దేశంలో రిపబ్లికన్ పార్టీ, డెమోక్రటిక్ పార్టీతో పాలు పలు పార్టీలు ఉన్నా.. ఒక పార్టీ వ్యవస్థ కొనసాగుతోందని అభివర్ణిస్తూ, దానిని దీటుగా ఎదుర్కొనేందుకు కొత్త రాజకీయ పార్టీని ప్రారంభిస్తున్నట్లు ఎలాన్ మస్క్ ప్రకటించారు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు, 2024 ప్రెసిడెంట్ ఎన్నికల్లో ట్రంప్ కు కుడిభుజంగా పనిచేసిన మస్క్ టంప్ అడ్మినిస్ట్రేషన్ లో ప్రభుత్వ సమర్థత విభాగం (డిఓజిఇ) అధిపతిగా బాధ్యతలు చేపట్టి ఫెడరల్ వ్యవస్థ ఉద్యోగులను తగ్గించేందుకు రిపబ్లికన్ ప్రయత్నాలకు నాయకత్వం వహించి, ప్రెసిడెంట్ ట్రంప్ తో తీవ్ర విభేదాల వల్లవైట్ హౌస్ కు దూరమయ్యాడు. ముఖ్యంగా, ట్రంప్ తీసుకువచ్చిన బిగ్, బ్యూటిఫుల్ బిల్ విషయంలో ట్రంప్ తో విభేదించి ఆయనకు మస్క్ దూరమయ్యాడు. ఈ ప్రణాళిక అమెరికారుణాన్ని దెబ్బతీస్తుందని,ఆరోపించిన మస్క్ దీనికి ఓటు వేసిన అమెరికా కాంగ్రెస్ సభ్యులను ఓడించేందుకు కృషి చేస్తానని ప్రకటించారు. అందుకే అమెరికా పార్టీ ని ప్రారంభించారు. తన లక్ష్యాలను సాధించేందుకు స్వయంగా కొత్త రాజకీయ పార్టీ ని ప్రకటిస్తూ, అమెరికా ప్రజలకు వారు కోల్పోతున్న స్వేచ్ఛ కల్పిస్తానని వాగ్దానం చేస్తున్నారు ప్రస్తుతం ఉన్నది ప్రజాస్వామ్యం కాదని, వ్యర్థమైన, అవినీతితో కూడిన విధానాలతో దేశాన్ని దివాలా పరిస్థితిలోకి తీసుకుపోతున్న ఒకే పార్టీ వ్యవస్థ అని ఎలాన్ మస్క్ విమర్శించారు. శతాబ్దాలుగా అమెరికా రాజకీయాలను శాసిస్తున్న రెండు పార్టీల వ్యవస్థ నుంచి మీరు స్వతంత్రం కోరుతున్నారా అని కోరుతూ నిర్వహించిన పోల్ ఫలితాలను మస్క్ అమెరికా స్వాతంత్ర దినం జూలై 4న అప్ లోడ్ చేశారు. ఆ పోల్ లో 12 లక్షలమంది అమెరికన్ పౌరులు పాల్గొన్నారు. రెండు పార్టీల వ్యవస్థ ఒక పార్టీ వ్యవస్థగా మారిన ఈ తరుణంలో మీరు కొత్త రాజకీయ పార్టీని కోరుతున్నారని, అది మీకు లభిస్తుందని ఎలాన్ మస్క్ ఎక్స్ లోని తన పోస్ట్ లో పేర్కొన్నారు.


**మస్క్ పార్టీలో ముగ్గురు అమెరికన్లు.. ట్రంప్ సన్నిహితురాలు లారా లూమర్ అంచనా**

కొత్త అమెరికా పార్టీలో ముగ్గురు ప్రముఖ అమెరికన్లు చేరతారని ట్రంప్ స్నేహితురాలు లారా లూమర్ అంచనా వేశారు. వారు టక్కర్ కార్ల్సన్, మార్జోరీ గ్రీన్, థామస్ మాస్సీలు మస్క్ పార్టీలో చేరతారని లారా అభిప్రాయ పడ్డారు. వీరిలో థామస్ మాస్సీ మస్క్ మద్దతుదారు, ట్రంప్ ప్రవేశపెట్టిన బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన ఇద్దరు రిపబ్లికన్‌లలో ఒకరు.

## ఘనంగా దలైలామా జన్మదిన వేడుకలు

ధర్మశాల/వాషింగ్టన్: టిబెటన్ల అత్యున్నత ఆధ్యాత్మిక గురువు, బౌద్ధమతాన్ని విస్తృతంగా ప్రచారంచేస్తున్న 14వ దలైలామా టెంజిన్ గ్యాట్సో 90వ పుట్టినరోజు వేడుకలు హిమాచల్‌ప్రదేశ్‌లో ఆదివారం ఘనంగా జరిగాయి. ప్రపంచదేశాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భౌద్ధ భిక్షువులు, బౌద్ధులు, పలువురు ప్రముఖుల సమక్షంలో ట్సుగ్లాంగ్‌ఖాంగ్ దలైలామా ఆలయం ప్రాంగణంలో జన్మదిన వేడుకలు జరిగాయి. కంగ్రా జిల్లాలోని మెక్‌లియోడ్‌గంజ్ పట్టణంలో జరిగిన ఈ వేడుకలకు పెద్దసంఖ్యలో విద్యార్థులు, నృత్యకారులు, నేపథ్యగాయకులు హాజరయ్యారు. ప్రపంచ శాంతి, మత సామరస్యం కోసం అలుపెరగకుండా పోరాడుతున్న దలైలామాకు తమ మద్దతు ఇకమీదటా కొనసాగుతుందని వేడుకల వేదికపై ఆసీనులైన పలు దేశాల రాజకీయ ప్రముఖులు ప్రకటించారు. ఒక్కో దశాబ్ద జీవితానికి ఒక అంతస్తు గుర్తుగా సిద్ధంచేసిన 9 అంతస్తుల కేక్‌ను కట్‌చేశాక వేలాది మంది బౌద్ధుల సమక్షంలో దలైలామా ప్రసంగించారు. జనులందరికీ సేవచేయాలన్న నా సంకల్పానికి మీ ప్రేమే స్ఫూర్తిగా నిలుస్తోంది. శాంతిదేవుడైన 'బోధిసత్వాచార్యావతార' చూపిన మార్గంలోనే నిరంతరం నడుస్తున్నా. ఇంద్రియజ్ఞానమున్న జనులంతా నా సోదరసోదరీమణులు, స్నేహితులే. నా శక్తిమేరకు మీకు సేవ చేస్తా. నా పుట్టినరోజు అని తెల్సుకుని అమితానందంతో ఇంతదూరమొచ్చి వేడుకల్లో భాగస్వాములైన మీకందరికీ మనస్ఫూర్తిగా థాంక్యూ" అని దలైలామా వ్యాఖ్యానించారు. "ఎక్కువ మంది జనముంటే మరింత ఎక్కువగా హృదయానందం పొంగిపొర్లుతుంది. ఆ ఆనందం నాకెంతో స్ఫూర్తినిస్తుంది. బోధిచిత్తాన్నే నేను ఆచరిస్తా. ప్రజల్ని నా వైపునకు తిప్పుకోవాలనే స్వార్థ లక్ష్యాలు పెట్టుకోవడం కంటే ప్రజలకు సేవ చేయడంపైనే నా దృష్టంతా ఉంటుంది" అని దలైలామా అన్నారు. కేంద్ర మంత్రులు కిరెణ్ రిజిజు, రాజీవ్ రంజన్ సింగ్, అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ, సిక్కిం మంత్రి సోనమ్ లామా, హాలీవుడ్ సీనియర్ నటుడు రిచర్డ్ గెరె తదితరులు ఈ సందర్భంగా మాట్లాడారు. "ప్రాచీన జ్ఞానసంపదకు, ఆధునిక ప్రపంచానికి సజీవ వారధి దలైలామా. ఆర్యభూమిలో దలైలామా దశాబ్దాలుగా ఉండిపోవడం మనకెంతో సంతోషకరం" అని రిజిజు పొగిడారు. దలైలామాకు ప్రధాని మోదీ బర్త్‌డే విషెస్ చెప్పారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఒక పోస్ట్ పెట్టారు. "90వ పుట్టినరోజు జరుపుకుంటున్న దలైలామాకు 140 కోట్ల మంది భారతీయులతోపాటు నేను సైతం శుభాకాంక్షలు చెబుతున్నా. ప్రేమ, తపన, సహనం, నైతిక విలువలకు నిలువెత్తు నిదర్శనం దలైలామా. ఆయన ఇచ్చి సందేశం దేశాలకతీతంగా జనులందరికీ శిరోధార్యం. ఆయన ఇలాగే దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించాలని కోరుకుంటున్నా" అని మోదీ అన్నారు. అమెరికా తరఫున ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో సైతం సందేశం పంపించారు. " టిబెటన్ల మానవ హక్కుల పరిరక్షణతోపాటు ప్రాథమిక స్వేచ్ఛకు అమెరికా నిత్యం మద్దతిస్తోంది. ఇతరుల(చైనా) జోక్యంలేకుండా టిబెటన్ల భాష, సంస్కృతి, మత వారసత్వ పరిరక్షణకు అమెరికా పాటుపడుతుంది" అని ఆయన అన్నారు. అమెరికా మాజీ అధ్యక్షులు జార్జ్ డబ్ల్యూ బుష్, బిల్ క్లింటన్, బరాక్ ఒబామా సైతం తమ శుభాకాంక్షల వీడియో సందేశాలు పంపించారు.

# పరిహారం దాతృత్వం కాదు.. బాధ్యత



'వాయిస్ ఫర్ ది వాయిస్‌లెస్' కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'అలహాబాద్ హైకోర్టులో జువెనైల్ జస్టిస్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఐదేళ్లు పనిచేసిన సమయంలో చిన్నారుల ఇబ్బందులు తెలుసుకొనే అవకాశం లభించింది. బాధిత చిన్నారులకు న్యాయం, పునరావాసం అందించాలి. పోక్సో చట్టం, పిల్లల రక్షణ వ్యవస్థలను బలోపేతం చేయాలి. ముందుగా సమస్య సంక్లిష్టతను గుర్తించాలి. లైంగిక వేధింపులకు గురైన బాలలు తక్షణం వారికి జరిగిన గాయం నుంచి మాత్రమే బాధపడరు. వారిని రక్షించడానికి ఉద్దేశించిన వ్యవస్థలతో తరచుగా తిరిగి గాయపడుతుంటారు. అటువంటి పిల్లలకు న్యాయం అంటే నిందితులకు శిక్ష మాత్రమే కాదు.. బాధితులకు శారీరక, మానసిక వైద్యంతోపాటు భవిష్యత్‌పై ఆశను పునరుద్ధరించాలి'అని జస్టిస్ విక్రమ్‌నాథ్ చెప్పారు.

**పోక్సో ఓ మైలురాయి..**

'లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం (పోక్సో%-%2012) తీసుకురావడం ఓ మైలురాయి. ఇది పిల్లల హక్కులను నివేదిస్తుంది. సాక్ష్యాల నమోదు, దర్యాప్తు, విచారణ కోసం బాధితులకు స్నేహపూర్వక విధానాన్ని కల్పిస్తుంది. అయితే చట్టాలు ఎంత మంచి ఉద్దేశంతో ఉన్నా వాటి అమలు తీరు కూడా పగడ్బందీగా ఉండాలి. మానసిక మద్దతు, ఉచిత న్యాయం, పునరావాసం, పునరేకీకరణకు కొత్త పథకాలు కొనసాగించాలి. తెలంగాణలో భరోసా కేంద్రాల ఏర్పాటు అభినందనీయం. పోలీసులు, వైద్య నిపుణులు, న్యాయ సాయం, మానసిక ఆరోగ్య నిపుణులను ఒకేచోట అందించడంలో వాటి పాత్ర ప్రశంసనీయం. భరోసా కేంద్రంలోకి అడుగుపెట్టే బాధిత చిన్నారికి పోలీస్‌స్టేషన్‌లోకో లేక ఆస్పత్రిలోకో అడుగుపెట్టిన భావన కలగదు. భద్రత, వైద్య సాయం కోసం వచ్చామన్న ఉద్దేశంతో ఉంటారు. ఇలాంటి కేంద్రాలను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. పోలీసులు, న్యాయాధికారులు, బాలల సంక్షేమ కమిటీలు, జువెనైల్ జస్టిస్ బోర్డులు, వైద్య సిబ్బంది, బాలల మనస్తత్వవేత్తలు, ఎన్‌జీవోలు అంతా కలసి పనిచేయాలి. ఈ ప్రయత్నంలో విధాన సంస్కరణలు అవసరం'అని జస్టిస్ విక్రమ్‌నాథ్ పేర్కొన్నారు.

**లోటుపాట్లను అధిగమించాలి..**

'పోక్సో కేసుల విచారణలో జాప్యం, పథకాల అమల్లో ఆలస్యం, సిబ్బంది లేమి లాంటి లోటుపాట్లను అధిగమించాలి. చైల్డ్ ఫ్రెండ్లీ కో ర్టుల ఆవశ్యకతను సుప్రీంకోర్టు పలుమార్లు నొక్కిచెప్పింది. తాజా గణాంకాలను పరిశీలిస్తే కేసుల పెండింగ్‌తోపాటు దోషుల నిర్ధారణ రేటు ఆందోళన కలిగిస్తోంది. చట్టాలు ఎన్ని ఉన్నాయనేది కాదు.. వాటిని ఎంత సమర్థంగా అమలు చేస్తున్నామనేది ముఖ్యం. కోర్టుల్లో చిన్నారులకు మౌలిక సదుపాయాలున్నాయా? న్యాయసాయానికి న్యాయవాదులు సిద్ధంగా ఉన్నారా అన్నది సమీక్షించుకోవాలి. చట్టాన్ని మించిన బాధ్యత న్యాయమూర్తులపైనా ఉంది. ప్రతి కేసును సానుభూతితో పరిష్కరించాలి. విచారణను ఇన్ కెమెరా (ఎవరూ లేకుండా)లో నిర్వహించాలి. ప్రశ్నలను జాగ్రత్తగా అడగాలి. చిన్నారి మనల్ని విశ్వసించేలా చూడాలి. బాధిత చిన్నారుల సంరక్షణలో లీగల్ సర్వీసెస్ అథారిటీ పాత్ర కీలకం. నల్సా, రాష్ట్ర పథకాలు బాధితులకు సత్వరం అందేలా చూడాలి'అని వివరించారు. ఏసీజే జస్టిస్ సుజోయ్‌పాల్, జస్టిస్ శామ్‌కోషి, అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, రిజిస్ట్రార్లు, పీపీ పల్లె నాగేశ్వర్‌రావు, రాష్ట్ర న్యాయ సేవల ప్రాధికార సంస్థ సభ్య కార్యదర్శి పంచాక్షరి, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రైతులు బాగుంటే ఓర్వలేకపోతున్నారు

రైతులను ఆందోళనకు గురి చేసి వారిని గందరగోళపరచాలనే దురాలోచన బీఆర్‌ఎస్ నేతలది అని ఆయన పేర్కొన్నారు. నిరుడు వానాకాలంతో పాటు ఇటీవలి యాసంగి సీజన్‌లో భారతదేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర రైతాంగం రికార్డు స్థాయిలో వరి పంట సాగు చేసిన విషయాన్ని మరిచిపోయి హరీశ్‌రావు తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవచేశారు.

**దిగుబడిలో ముందంజ**

గత వానాకాలంలో రాష్ట్రంలోని రైతులు 66.7 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేసి 153.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించినట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు. యాసంగిలో 60 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తే 130 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించిన ఘనత తెలంగాణ రైతులదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశ చరిత్రలోనే ఒకే ఏడాదిలో 283 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సాధించిన రికార్డు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిందనే విషయాన్ని బిఆర్‌ఎస్ నేతలు గుర్తించాలని సూచించారు.

**వారి అసమర్థత వల్లే మేడిగడ్డ కుంగింది**

బీఆర్‌ఎస్ ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యం, నిర్వాకం కారణంగానే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కూడా ఇప్పటికీ ప్రమాదకర పరిస్థితిలోనే ఉన్నాయని మంత్రి ఉత్తమ్ వివరించారు. సీకెంట్ ఫైల్స్ టెక్నాలజీతో మేడిగడ్డ నిర్మాణం చేపట్టిన విషయాన్ని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ తప్పు బట్టిందన్నారు. మేడిగడ్డ మాదిరిగానే అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను అదే సీకెంట్ ఫైల్స్ పౌండేషన్ టెక్నాలజీతో నిర్మించడంతో అవికూడా ప్రమాదకరంగా మారి అక్కరకు రాని పరిస్థితిలోనే ఉన్నట్లు వెల్లడించారు.

**కల్వకుర్తిపై ఒకే విధానం**

కల్వకుర్తి పంపులు ప్రతి ఏడాది జులై చివరిలో లేదా ఆగస్ట్ ఒకటో తేదీన స్విచాన్ చేసి వానాకాలం పంటలకు నీళ్లు అందిస్తారని, ఈసారి కూడా అదే విధానం అమలవుతుందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. అందులో రైతులు సందేహించాల్సిన అవసరం లేదన్నారు. రైతుల అవసరాలు, నీటి నిల్వల ఆధారంగా సాగునీటి ప్రాజెక్టుల నీటిని ఎప్పుడు విడుదల చేయాలి ? ఎంత ఆయకట్టుకు ఇవ్వాలి ? ఈసారి ఎంత సమర్థంగా వాడుకోవాలనేది ? అనేది ప్రభుత్వం తగిన సమయంలో నిర్ణయం తీసుకుంటుందని వివరించారు.

**బిఆర్‌ఎస్ కుట్రలు బట్టబయలు**

కృష్ణా జలాలను ఏపీ అక్రమంగా తరలించటం వెనుక అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన కుట్రలన్నీ ఇప్పటికే బయటపడ్డాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు. వారి హయంలోనే పోతిరెడ్డిపాడు కెపాసిటీ రెండింతలకు మించి 88వేల క్యూసెక్కులకు పెంచుకున్నారని, రాయలసీమ లిఫ్ట్ స్కీమ్, ముచ్చుమర్రి నుంచి రోజుకు దాదాపు ఎనిమిది నుంచి పది టీఎంసీల నీటిని ఏపీ మళ్లించుకునే కుట్రలకు బీఆర్‌ఎస్ దొంగచాటుగా సహకరించిందని ఆయన ఆరోపించారు. 2004 నుంచి 2014 వరకు ఏపీ అక్రమంగా 770 టీఎంసీలు కృష్ణా జలాలు తీసుకపోగా, 2014 నుంచి 2023 వరకు బీఆర్‌ఎస్ పాలనలో ఏపీ ప్రభుత్వం ఏకంగా 1,225 టీఎంసీల నీళ్లు అక్రమంగా తీసుకుపోయినట్లు రికార్డులున్నాయని వివరించారు. నాడుబీఆర్‌ఎస్ పాలకులు తెలంగాణ ప్రయోజనాలను ఎలా తాకట్టుపెట్టారో తెలియజేసేందుకు ఇంతకు మించిన సాక్ష్యమేముంటుందని ఆయన ప్రశ్నించారు.

**రైతన్నలకు ఆర్థిక భరోసా**

రైతులకు ఆర్థికంగా భరోసా ఇవ్వటంతో సాగు విస్తీర్ణం పెరిగినట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు. పంటల దిగుబడి రికార్డు స్థాయికి ఎదిగిందని, పంట ఉత్పత్తుల కొనుగోళ్లు పెరిగాయని, అందుకే రైతు మేలు కోరే కార్యక్రమాలు చేపట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విజయం సాధించిందని చెప్పేందుకు గర్వపడుతున్నామన్నారు. ఇప్పటికైనా మాజీ మంత్రి హరీష్ రావు అబద్ధాలు మాట్లాడటం మానుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హితవు పలికారు.

# కొనసాగుతున్న ఇంజనీరింగ్ కౌన్సెలింగ్

ప్రైవేట్ యూనివర్సిటీలలో 7608 ఇంజినీరింగ్ సీట్లు ఉన్నాయని సాంకేతిక విద్యాశాఖ తెలిపింది. రెండు ప్రైవేటు వర్సిటీల్లో 1800 సీట్లు అందుబాటులో ఉండగా, కన్వీనర్ కోటా కింద 1260 సీట్లు ఉన్నాయని వెల్లడించింది.

**అత్యధిక సీట్లు సిఎస్ఇలోనే**

బి.టెక్ కోర్సులలో అత్యధికంగా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్(సిఎస్ఇ)లో 26,150 సీట్లు అందుబాటులో ఉండగా, సిఎస్ఇ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్)లో 12,495 సీట్లు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్(ఇసిఇ)లో 10,125 సీట్లు ఉన్నట్లు సాంకేతిక విద్యాశాఖ వెల్లడించింది. అలాగే సిఎస్ఇ(డాటా సైన్స్)లో 6996 సీట్లు, సిఎస్ఇ(సైబర్ సెక్యూరిటీ)లో 1439 సీట్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డాటా సైన్స్‌లో 1235 సీట్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్‌లో 858 సీట్లు, సిఎస్ఇ(సైబర్ సెక్యూరిటీ ఇంక్లూడింగ్ బ్లాక్ చైన్ టెక్నాలజీ)లో 168 సీట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపింది.

**సివిల్‌లో 3129, మెకానికల్‌లో 2994 సీట్లు**

ఇంజనీరింగ్ సీట్లలో ఈ విద్యాసంవత్సరం సంప్రదాయ బ్రాంచీలైన సివిల్ ఇంజనీరింగ్‌లో 3129 సీట్లు అందుబాటులో ఉండగా, మెకానికల్ ఇంజనీరింగ్‌లో 2994 సీట్లు అందుబాటులో ఉన్నాయి. అలాగే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో 3681, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో 4301 సీట్లు అందుబాటులో ఉన్నట్లు సాంకేతిక విద్యాశాఖ వెల్లడించింది.

**జెఎన్‌టియుహెచ్‌లో 3210**

రాష్ట్రంలో 21 యూనివర్సిటీ కాలేజీల్లో 5808 ఇంజినీరింగ్ సీట్లు అందుబాటులో ఉండగా, అందులో అత్యధికంగా జెఎన్‌టియుహెచ్‌లోని తొమ్మిది కాలేజీల్లో 3210 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఆ తర్వాత కాకతీయ యూనివర్సిటీలోని మూడు కాలేజీల్లో 780 సీట్లు అందుబాటులో ఉండగా, ఉస్మానియా యూనివర్సిటీలోని రెండు కాలేజీల్లో 630 సీట్లు, మహాత్మాగాంధీ వర్సిటీలోని ఒక కాలేజీలో 240, జెఎన్ఎఎఫ్ఎయులోని ఒక కాలేజీలో 160 అందుబాటులో ఉన్నట్లు సాంకేతిక విద్యాశాఖ తెలిపింది. అదేవిధంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని రెండు కాలేజీల్లో 45 సీట్లు, పి.వి.నరసింహారావు ఉద్యానవన వర్సిటీలోని ఒక కాలేజీలో 23 సీట్లు ఉన్నాయి.

**ఇంజనీరింగ్ వెబ్ ఆప్షన్లు ప్రారంభం**

రాష్ట్రంలో ఇంజనీరింగ్ సీట్ల భర్తీకి నిర్వహించే కౌన్సెలింగ్‌లో కీలకమైన వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ ఆదివారం సాయంత్రం ప్రారంభమైంది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈనెల 10వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు. ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో భాగంగా ఆదివారం నాటికి 95654 మంది విద్యార్థులు స్లాట్ బుక్ చేసుకోగా, 76494 మంది విద్యార్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. ఈనెల 7వ తేదీ వరకు అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్ చేసుకునేందుకు అవకాశం ఉంది. స్లాట్ బుకింగ్ ఆధారంగా ఈ నెల 8 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కావాల్సి ఉంటుంది. ఈ నెల 18వ తేదీన సీట్ల కేటాయింపు జరుగనుంది. అంతకుముందు ఈసారి కొత్తగా జోసా తరహాలో ఈ నెల 13వ తేదీన మాక్ సీట్ కేటాయింపు చేయనున్నారు. అనంతరం ఈ నెల 14, 15 తేదీలలో అవసరమైతే వెబ్ ఆప్షన్లు మార్చుకునేందుకు అవకాశం కల్పించారు. అర్హులైన విద్యార్థులు త్వరగా ఫీజు చెల్లించి స్లాట్ బుకింగ్ చేసుకుని సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరుకావాలని అధికారులు సూచిస్తున్నారు. ఎప్‌సెట్ కౌన్సెలింగ్‌లో విద్యార్థులు జాగ్రత్తగా వెబ్ ఆప్షన్లు ఎంపిక చేసుకోవాలని నిపుణులు సూచించారు. కళాశాలల పేర్లు, కోడ్‌లు ఒకే రకంగా ఉన్నప్పుడు నమోదులో అయోమయానికి గురైతే కోరుకున్న కళాశాలకు బదులు మరో కళాశాలలో సీటు లభించే ప్రమాదం ఉంది. బి.టెక్ సిఎస్ఇ బదులు పొరపాటుగా సిఎస్‌సి అని ఆప్షన్ ఇస్తే సైబర్ సెక్యూరిటీలో సీటు రావొచ్చు. ఉత్తమ ర్యాంకు వచ్చినా పొరపాట్ల కారణంగా ఎంతోమంది విద్యార్థులు నష్టపోతున్నారు. వెబ్ ఆప్షన్ల నమోదులో ఉదాసీనంగా వ్యవహరిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తొలి విడత కౌన్సెలింగే కీలకమని, విద్యార్థులు మొదటి విడత కౌన్సెలింగ్‌లోనే కళాశాలలు, వాటి ఎప్‌సెట్ కోడ్‌లు, ఆసక్తి ఉన్న కోర్సులు, వాటి కోడ్‌లను వెబ్‌సైట్‌లో ఉన్న మాన్యువల్ ఆప్షన్ ఎంట్రీ ఫాంపై రాసుకొని ఆప్షన్లు నమోదు చేయాలని అధికారులు సూచిస్తున్నారు

# నీళ్ల విలువ తెలియని వ్యక్తులా మన నాయకులు

ఉన్నప్పుడు ప్రతీరోజు ఏ నదిలో ఎంత నీరు ఉందో తెలుసుకునేవారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం వాటిని విస్మరిస్తోంది. నీళ్ల విలువ తెలియని నాయకులు మనకు పాలకులుగా ఉన్నారు. ఇప్పుడు నీరు వస్తున్నా వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. బటన్ నొక్కితే నీరు వచ్చే పరిస్థితి ఉన్నా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు?. కాళేశ్వరం మోట్లరు ఆన్ చేస్తే 15 జిల్లాలకు మేలు జరుగుతుంది. వెంటనే కాళ్లేశ్వరం మోటర్లు ఆన్ చేయండి. కాళేశ్వరం నీటితో రిజర్వాయర్లు నింపండి. లేదంటే లక్షలాది మంది రైతులతో కన్నెపల్లి వైపు కదులుతాం' అని హెచ్చరికలు జారీ చేశారు. కాళేశ్వరానికి మాత్రమే NDSA వర్తిసుందా? SLBC కి NDSA వర్తించదా?. కాంగ్రెస్ పార్టీ చిల్లర రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తుంది. అన్నదాతకు అక్షయ పాత్ర కాళేశ్వరం. మేడిగడ్డతో సంబంధం లేకుండా గోదావరి నీళ్ళను ఎత్తి పోయేచ్చు. పాలమూరు బిడ్డ అయిన రేవంత్ రెడ్డి పాలమూరు ప్రజల నోరు కొడుతుండు. శ్రీశైలానికి వరద నీళ్లు వచ్చి 36 రోజుల అవుతుంది. కల్వకుర్తి మోటార్లు ఎందుకు ఆన్ చెయ్యడం లేదు. కల్వకుర్తి మోటార్లు ఇప్పటికైనా ఆన్ చేస్తరా, లేదంటే రైతులను ఆన్ చెయ్యమంటరా?. భీమా, కోయిల్ సాగర్ మోటార్లు ఆన్ చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. గేట్లు ఎత్తలేని దద్దమ్మ ప్రభుత్వం ఈ కాంగ్రెస్. కృష్ణా జలాల వాడుకోవడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్యం చేస్తోంది. ఏపీకి నీళ్ళు ఇచ్చేందుకు రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఇప్పటికైనా కన్నెపల్లి పంపు హౌస్ మోటార్లు ఆన్ చేసి సాగునీరు ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తున్నాం అంటూ హెచ్చరించారు.

# 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి: సిఐటియు, ఏఐటియుసి

**టియుసిఐ వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ**



కుత్బుల్లాపూర్ జులై 6(వాయిస్ టుడే): ఈనెల 9వ తారీకు జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వామ పక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతం మీదుగా ఉషోదయ టవర్స్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులను కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా చేసే నాలుగు కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని జులై 9న దేశవ్యాప్త సమ్మె జరుగుతుందని ఈ సమ్మెకు జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న కార్మిక వర్గం మొత్తం మద్దతుగా నిలిచి కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని విమర్శిస్తూనే బిజెపి తీసుకు వచ్చిన చట్టాలను అమలు చేయడానికి సన్నద్ధమై నిన్ననే 10గంటలు పని చేయించుకునే జీవోని విడుదల చేసిందని యజమానులు తప్పనిసరి అనుకుంటే 12 గంటలు కూడా పని చేయించుకోవచ్చని జీవోలో పేర్కొనడం జరిగిందని జీవోలో పని గంటల ప్రస్తావన మాత్రమే ఉన్నదని. 10 నుండి 12 గంటలకు ఎంత వేతనం ఇవ్వాలో కూడా ప్రభుత్వం నిర్ణయిస్తే బాగుండేదని కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్న చిత్తశుద్ధి అర్థమయ్యేదని అన్నారు ఒకపక్క కాంట్రాక్టు. ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని కార్మిక వర్గం పోరాడుతుంటేప్రభుత్వాలు మాత్రం ఉన్న చట్టాలు పూర్తిగా నిర్వీర్యం చేసి కార్మికులకు మాట్లాడే హక్కును కూడా కాలరాస్తున్నారని అన్నారు కేంద్ర రాష్ట్ర కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల తొమ్మిదో తారీఖు జరుగు సార్వత్రిక సమ్మెలో పారిశ్రామిక ప్రాంత కార్మికులు రవాణా రంగ కార్మికులు అసంఘటితరంగా కార్మికులు ఔట్సోర్సింగ్ కార్మికులు రాష్ట్రవ్యాప్త రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని హక్కులు కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్ కుత్బుల్లాపూర్ అధ్యక్ష కార్యదర్శులు కీరుకాని లక్ష్మణ్ ఈ దేవదానం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ కుత్బుల్లాపూర్ మండల నాయకులు స్వామి. నరసింహారెడ్డి. సుంకి రెడ్డి మహేందర్ టి యు సి ఐ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ కుత్బుల్లాపూర్ నాయకులు ఈశ్వర్ . సెంట్రింగ్ కార్మిక సంఘం నాయకులు మధు, డివైఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి భాషా, మహేందర్ జార్జ్, కే శీను కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.



## శివుని ఆలయ నిర్మాణం భూమి పూజలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కోలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జులై 6(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 డివిజన్ భగత్ సింగ్ నగర్ లోని దోబీ ఘాట్ లోని శివుని ఆలయ నిర్మాణం భూమి పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ నగర్ ప్రెసిడెంట్ కొండల శ్రీనివాస్ రావు ,కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టి.లక్ష్మారెడ్డి , దోబీ ఘాట్ ప్రెసిడెంట్ సోమశేఖర్, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, కమిటీ సభ్యులు బాలయ్య, పురుషోత్తం, వీరయ్య, భగత్ సింగ్ నగర్ శ్రీ వీరాంజనేయ ఆలయ కమిటీ ప్రెసిడెంట్ వరదరాజు, కాంగ్రెస్ పార్టీ 128 డివిజన్ యూత్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, అశోక్, మహిళా నాయకురాలు శివకుమారి, మంజు, ఉమా, శారద, మమత మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మొహరం పండుగ అంటే షహదత్ దినం: అజర్ ఉద్దీన్




జూబ్లీహిల్స్6 జులై (వాయిస్ టుడే): సోమాజిగూడ డివిజన్ ఎల్లగూడ పీర్ల పండుగ కి విచ్చేసిన జూబ్లీహిల్స్ ఇంచార్జి అజర్ ఉద్దీన్ జ్యూస్ పంపిణీ చేశారు..వారు మాట్లాడుతూ

మొహరం పండుగ అంటే కుల మతాల అతీతంగా హిందూ ముస్లిం అందరు కలిసిమెలిసి చేసుకునే పండుగ.. ఎల్లారెడ్డిగూడలో గత 35 సంవత్సరాల నుండి మొహరం చాలా ఘనంగా నిర్వహిస్తారు. మొహరం పండుగలో పాల్గొనడం జరిగింది.. ఈ కార్యక్రమంలో..స్థానిక కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్.. సయ్యద్ హుస్సేన్...మజీద్.. సజ్జద్...షేక్ జాఫర్.. జావీద్.. అహ్మద్.. ఇతరులు పాల్గొన్నారు




## మొహరం పండుగ అంటే షహదత్ దినం రోజు

**ఈరోజు నుండి ముస్లింలకి కొత్త సంవత్సరం: మాగంటి వజ్రనాథ్**

జూబ్లీహిల్స్ 6 జులై (వాయిస్ టుడే): మొహరం పండుగ అంటే కుల మతాల అతీతంగా హిందూ ముస్లిం అందరు కలిసిమెలిసి చేసుకునే పండుగ.. ఎల్లారెడ్డిగూడెంలో గత 35 సంవత్సరాల నుండి మొహరం చాలా ఘనంగా నిర్వహిస్తారు.. న తమ్ముడు మాగంటి గోపీనాథ్ ప్రతి సంవత్సరం మొహరం కి వచ్చి పాల్గొని ప్రజలతో కలవడం జరుగుతుంది. కానీ ఈ సంవత్సరం అయిన ప్రజలు లేనియెడల చాలా బాధాకరం. సోదరుడుగా అయిన నేను మాగంటి వజ్రనాథ్ అయినా రూపంలో ప్రజల ముందు నేను వచ్చి మొహరం పండుగలో పాల్గొనడం జరిగింది..



## ఉప్పల్ పద్మావతీ కాలనీ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ డివిజన్ లోని అదివారం పద్మావతి కాలనీ లో కమ్యూనిటీ హాల్ ను కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఉప్పల్ డివిజన్ లోని అన్ని కాలనీలలో కమ్యూనిటీ హాళ్లను నిర్మాణం చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజితపరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మావతి కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,మోదుగు మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,అరవింద్ శ్రీనివాస్, సల్ల ప్రభాకర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మధు, శ్రీధర్ రెడ్డి, ప్రొఫెసర్ బిక్షం, వట్టపల్లి శ్రీనివాస్, తుమ్మల దేవేందర్ రెడ్డి,రాజేంద్రప్రసాద్, కృష్ణ, గూడూరు నరసింహ రెడ్డి, ఎల్ ఎస్ ప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి,బుచ్చిరెడ్డి, రమేష్, విజయ రాములు, సుబ్బారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, అభి, ఆంజనేయులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరిన మహిళలు

జూబ్లీహిల్స్ 6 జులై (వాయిస్ టుడే): వెంగళరావు నగర్ కార్పొరేటర్ దేదీప్య రావు చేతుల మీదగా గులాబీ కండువా వేసుకొని టిఆర్ఎస్ లో చేరికలు.. వెంగళరావు నగర్ డివిజన్లోని అధికార పార్టీ నాయకులు పట్టించుకోవడంలేదని బస్తిలో ఉన్న సమస్యలు ఫిర్యాదు ఇచ్చినా కూడా ప్రయోజనం లేకపోయిందని మరియు నాయకులకు కార్యకర్తలకు పట్టించుకోవట్లేదని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు.. టిఆర్ఎస్ పార్టీ ఉన్నప్పుడు ప్రతి పనులు చెప్పంగనే జరిగేవి అని తెలిపారు.. వెంకటరమణమ్మ. విజయ గౌడ్ లక్ష్మీ గౌడ్ రాజమ్మ కృష్ణవేణి తదితరులు టిఆర్ఎస్ పార్టీలో చేరారు.

## బండారు దత్తాత్రేయ రచించిన "ప్రజల కతే నా ఆత్మకథ" పుస్తకాన్ని ఆవిష్కరించిన మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్



హైదరాబాద్:వాయిస్ టుడే: మసీద్ బండ కొండాపూర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ ఈ పుస్తకం బండారు దత్తాత్రేయ సుదీర్ఘ రాజకీయ ప్రస్థానాన్ని, ఆయన ప్రజా జీవితాన్ని, విలువలను, ఆశయాలను, తెలంగాణ, దేశ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని వివరిస్తుంది. ఇది ఆయన ఆత్మకథే అయినప్పటికీ, ఆయన జీవితంతో ముడిపడి ఉన్న రాజకీయ, సామాజిక పరిణామాలను వివరిస్తుందని తెలుపుతూ... ఈ పుస్తకం కేవలం ఆయన వ్యక్తిగత జీవిత చరిత్ర కాకుండా, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సిద్ధాంతాలు, ఆశయాలు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఆయన పాత్ర వంటి అంశాలను వివరిస్తుంది. నిరాడంబర జీవితం,బీజేపీ ఆవిర్భావం, తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర ఆకాంక్ష ,కేంద్ర మంత్రిగా పాత్ర,ప్రజలతో అనుబంధం,విలువలు,ఆదర్శాలు ప్రజలకు తెలిసే విధంగా ఈ పుస్తకంలో పొందుపరిచారని తెలియజేస్తూ మీరంతా కూడా దత్తాత్రేయ ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కార్యకర్తలకు నాయకులకు సూచిస్తూ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా నాయకులు, వివిధ కాలనీవాసులు పాల్గొన్నారు.



## కావాడిగుడ ఇంగ్లీష్ యూనియన్ స్కూల్‌లో ఎన్సీసీకి ప్రత్యేక గుర్తింపు

సర్టిఫికెట్లు పులిగారి గోవర్ధన్ రెడ్డి అందజేసారు. దేశ సేవలో ఎన్సీసీకి ప్రత్యేక గుర్తింపు ఉందని తెలంగాణ న్యాయవాదుల జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్రెడ్డి అన్నారు. ప్రతి విద్యార్థి ఎన్సీసీలో చేరి తమ జీవితాన్ని దేశ సేవకు అంకితం చేయాలని పిలుపుని చ్చారు. శనివారం కవాడిగూడలోని ఇంగ్లిష్ యునియన్ హైస్కూల్లో ఎన్సీసీ విద్యా ర్థులకు శిక్షణ కార్యక్రమం అనంతరం సర్టిఫికె ట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పులిగారి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్సీసీ విద్యార్థులు దేశ రక్షణ రంగంలో చేరవచ్చని ఇది మంచి అవకాశం ఉందన్నారు.



## డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జి జయంతి ఘన నివాళులర్పించిన బిజెపి నాయకులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్ జులై 6(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలో గాజుల రామారం డివిజన్ దేవేందర్ నగర్ పరిధిలో ప్రముఖ రాష్ట్రీయవాది గొప్ప విద్యావేత్త మరియు భారతీయ జనసంఘ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన లిబిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి లి ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి ,డివిజన్ అధ్యక్షులు సాయినేత, నరేష్ గౌడ్ వీరాచారి లక్ష్మణ్, నాయకులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు సీఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జులై 6(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి శ్రీ శ్రీ చిత్తరమ్మ దేవస్థానం ఆవరణలో కుల్కర్ని స్వరూప కు రూ. 1,40,000/-, గొడుగు రాజు కు 60,000/-, తన్గల్లీ కృప రాజు కు రూ. 60,000/-ల చెక్కులు పంపిణి చేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని.. పలు ఆహ్వానాలు,వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం నిరుపేదలకు ఆపదకాలంలో భరోసా నిలుస్తుందన్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తుంది అన్నారు.. నియోజకవర్గ ప్రజలు ప్రభుత్వ సంక్షేమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా లేబర్ సెల్ ప్రెసిడెంట్ కందాడి సుదర్శన్ రెడ్డి, కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, కుత్బుల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ జయరాం, మాజీ కౌన్సిలర్ రంగారావు, మోటి శ్రీనివాస్ లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు పాల్గొన్నారు.



## ప్రతి కాలనీలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు ఏర్పాటు చేయడమే లక్ష్యం: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ జులై 6(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.

అదేవిధంగా దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి గ్రీన్ హిల్స్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. అదేవిధంగా వారి కాలనీలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ పద్మారావు, నాయకులు వెంకటేష్ గౌడ్, జహంగీర్ హాజీ షేక్ అమీన్, నూతన కాలనీ ప్రెసిడెంట్ కస్తూరి అమర్నాథ్, జనరల్ సెక్రటరీ దామోదర్, ట్రెజరర్ నర్రా రాజు, వైస్ ప్రెసిడెంట్ రఘుపతి రెడ్డి, జెనరల్ సెక్రటరీ రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు సుధాకర్, నరేష్, రాములు, నరసింహారెడ్డి, చంద్రయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనహితం - మనసత్యం

హైదరాబాద్
సోమవారం, 7 జులై 2025



## మొహర్రం సందర్భంగా షర్బత్ పంపిణీ: అబ్దుల్ గని

జూబ్లీహిల్స్ 6 జులై (వాయిస్ టుడే): హెచ్ఎఫ్ నగర్ ఫేస్ 2 లో రంజాన్ పండుగ పర్వదినం సందర్భంగా.. ప్రజలకి షర్బత్ పంపిణీ చేస్తున్న హ్యాపీ ఫాతిమా నగర్ ఫేస్ టు అధ్యక్షుడు అబ్దుల్ గని మరియు కమిటీ సభ్యులు..

## మొహరం పండుగ అంటే షహదత్ దినం

### మొహరం రోజు ముస్లిం సహోదరులు ఉపవాసం ఉండి ప్రార్థనలు చేస్తారు..

జూబ్లీహిల్స్ 6 జులై (వాయిస్ టుడే): మొహరం పండుగ అంటే కుల మతాల



అతీతంగా హిందూ ముస్లిం అందరు కలిసిమెలిసి చేసుకునే పండుగ.. వెంగల్ రావు నగర్ మజీద్ గడ్డాలు గత 10 సంవత్సరాల నుండి మొహరం చాలా ఘనంగా నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం ప్రజలకి షర్బత్ పంపిణీ చేస్తున్నాము. మాగంటి గోపీనాథ్ ప్రతి సంవత్సరం మొహరం కి వచ్చి పాల్గొని ప్రజలతో కలవడం జరుగుతుంది. కానీ ఈ సంవత్సరం అయిన ప్రజలు లేనియెడల చాలా బాధాకరం. ప్రతి ఒక్కరు వారి గురించి ప్రార్థన చేయాలని కోరుతున్నాము.. ఈ కార్యక్రమం నిర్వహించిన..శానవాజ్. రషీద్.. సమ్మత్.. ఇస్మాయిల్. ఇమ్రాన్. హాఫిజ్.. ఈ కార్యక్రమంలో శ్యామ్ ముదిరాజ్.విజయ్ ముదిరాజ్.. బి ఆంజనేయులు యాదవ్.. సత్యనారాయణ ఇతరులు పాల్గున్నారు..



## మియాపూర్ లో అట్టేపల్లి రామ ప్రభు ఆధ్వర్యంలో అట్టహాసంగా వన భోజనాలు

### హాజరైన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు, ...

మియాపూర్, జూలై 6: మియాపూర్ లోని బి కే ఎంక్లేవ్ లో మున్నూరు కాపు వన భోజనాలు ఆదివారం ఘనంగా జరిగాయి. అట్టేపల్లి కుటుంబం ఆధ్వర్యంలో వనభోజనాల కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు కుల బంధువులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి కుశల ప్రశ్నలు వేసుకున్నారు. అనంతరం సర్దార్ పటం పురుషోత్తం రావు పటేల్ మాట్లాడుతూ దివంగత అట్టేపల్లి లక్ష్మీ నారాయణ ఆశీస్సుల మేరకు ఈ వనభోజనాల కార్యక్రమాన్ని గత ఐదు సంవత్సరాలుగా నిర్వహించడం అభినందనీయమన్నారు. అట్టేపల్లి కుటుంబ సభ్యులు ప్రతి ఏడాది నిర్వహించే వనభోజనాల కార్యక్రమానికి హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, వరంగల్, మెదక్, నర్సంపేట,కొత్తగూడెం తదితర జిల్లాల నుంచి మున్నూరు కాపు కుల బంధువులు హాజరై పాల్గొనడం అభినందనీయమన్నారు.



## గోల్డ్ మెడల్ సాధించిన కానిస్టేబుల్ బందారపు రాములు గౌడ్

### అమ్మాపురం గౌడసంఘం ఆధ్వర్యంలో ఘనసన్మానం

తొర్రూరు, జులై 6 వాయిస్ టుడే : తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ బందారపు రాములు గౌడ్ పోలీస్ జోనల్ మీట్ లో గోల్డ్ మెడల్ సాధించారు. గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా ఆదివారం అమ్మాపురం గౌడ సంఘం ఆధ్వర్యంలో కానిస్టేబుల్ రాములు దంపతులను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనం నుండి కష్టపడి పోలీసు ఉద్యోగం సాధించి ఇప్పుడు గోల్డ్ మెడల్ సాధించడం చాలా గర్వంగా ఉందన్నారు. ఇలాంటి అవార్డులు రానున్న రోజుల్లో మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో అమ్మాపురం గౌడ సంఘం సర్పంచ్ మార్క శ్రీనివాస్ గౌడ్, పెద్ద గౌడ్ గట్టు నవీన్ కుమార్ గౌడ్, సరకోళ్ల గౌడ్ మార్క ప్రకాష్ గౌడ్ మరియు గౌడ కులస్తులు మార్క మురళి గౌడ్, గట్టు రాంబాబు గౌడ్ ఉన్నారు.

# మున్నూరు కాపు పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఘన సన్మానం







కరీంనగర్: వాయిస్ టుడే: తెలంగాణ మున్నూరు కాపు రాష్ట్ర సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ పటేల్ మరియు %జీపీ% వెంకట్ పటేల్ లు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా, తెలంగాణ మున్నూరు కాపు పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు.




ఈ సందర్భంగా మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్ పటేల్ మాట్లాడుతూ ఇది గౌరవమేగాక బాధ్యతను మరింత పెంచే సందర్భం. రాష్ట్రవ్యాప్తంగా మున్నూరు కాపు బంధువుల ఐక్యత, సంక్షేమం కోసం నా శక్తిమేర సేవ చేస్తాను. మున్నూరుకాపు సమాజం నుంచి వస్తున్న అభినందనలు నాకు ప్రోత్సాహంగా నిలుస్తాయిఅని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్నూరు కాపు పటేల్ యూత్ ఫోర్స్ సభ్యులు అఖిల్ పటేల్ ,నిఖిల్ పటేల్ , శ్రీనివాస్ పటేల్ ,రాము పటేల్ ,మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం ,ప్రధాన కార్యదర్శి వెంకటరమన్ పటేల్ , మున్నూరుకాపు సంఘం బాధ్యులు, మున్నూరు కాపు మేధావులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగాలి

## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్





కరీంనగర్ (వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగి మున్నూరు కాపు కులాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లాలని మున్నూరు కాపు సంఘం అపెక్స్ కమిటీ చైర్మన్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం కరీంనగర్‌లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలసి శాలువాతో సన్మానించి జ్ఞాపికను ప్రధానం చేయటం జరిగింది.

ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ మున్నూరు కాపులందరినీ సంఘటితపరచి ఒకే తాటి పైకి తీసుక వెళ్లేందుకు మున్నూరు కాపులను గ్రామ స్థాయి నుండే చైతన్య పరచాలని తెలిపారు. సంఘ నిర్మాణంలో మున్నూరు కాపులు ముందుకు సాగలని అన్నారు. మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్ట పురుషోత్తం పటేల్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి మున్నూరు కాపు కులాన్ని ముందుకు తీసుకోని వెళ్లి చైతన్య పరచటం జరుగు తుందని తెలిపారు. మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నూతన%శీ%గా కరీంనగర్ చెందిన చల్ల హరి శంకర్ నియమకం పట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ%శీ% జిల్లా అధ్యక్షులు బొమ్మ రాధ కృష్ణ,ప్రధాన కార్యదర్శి నలువల రవీందర్, ఉపద్యక్యలు కర్ర రాజ శేఖర్,బండారి వేణు, సత్తినేని శ్రీనివాస్, ముప్పిడి సునీల్, బండి ప్రశాంత్ దీపక్, బొల్లం లింగ మూర్తి, దామెర కొండ సంతోష్ పటేల్, వాసల హరీష్, అమర్,ఆవుల శ్రీనివాస్ కుల బంధవులు పాల్గొన్నారు.

# కాపులకు బీసీ రిజర్వేషన్ కోసం ఉద్యమిస్తాం

**-చందు జనార్ధన్**
**రాష్ట్ర కాపు జే ఏ సీ అధ్యక్షులు**




కాపు తెలగ బలిజ ఒంటరి కులాలకు 10 శాతం ప్రత్యేక బీసీ రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర కాపు జే ఏ సి అధ్యక్షులు చందు జనార్ధన్ డిమాండ్ చేశారు.కాపు లు ఎదుర్కొంటున్న సమస్యలపై కార్యాచరణ కోసం ఆదివారం విజయవాడలో గాంధీ నగర్ లో సీనియర్ నాయకులు పలు సంఘాల నాయకులు,రాధా రంగా మిత్ర మండలి ముఖ్య నాయకులు,ఉద్యమ జే ఏ సి నాయకుల సమావేశం జరిగింది.రాష్ట్ర కాపు జే ఏ సి నేత చందు జనార్ధన్ అధ్యక్షతన జరిగిన జే ఏ సి సమావేశం లో

1)కాపు తెలగ బలిజ ఒంటరి కులాలకు ప్రత్యేక బీసీ రిజర్వేషన్ కల్పించాలని

2)రాష్ట్రం లో కాపు వర్గాలపై జరిగే దాడులను అరికట్టాలని

3)కృష్ణా జిల్లాకు స్వర్గీయ వంగవీటి మోహనరంగా గారి నామకరణం చెయ్యాలని

4)కాపు కార్పొరేషన్ కు ప్రతి సంవత్సరం 3000 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలి

5)హామీ మేరకు రెండు ఎకరాల్లో కాపు భవనాల నిర్మాణాలు పూర్తి చెయ్యాలి

6)కూటమి ప్రభుత్వం కాపులకు దామాషా ప్రకారం రాజకీయ,నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత నివ్వాలి

7)కాపు ఉద్యోగస్తులకు పోలీస్,రెవిన్యూ లాంటి ప్రాధాన్యత గల శాఖల్లో సైతం ఫోకల్ స్థానాల్లో పోస్టింగ్ లు ఇవ్వాలని ఉద్యోగుల అణచివేత పై సరైన దిద్దుబాటు చర్యలు తీసుకోవాలీ

8)రాష్ట్ర విభజన నేపద్యం లో తెలంగాణనుండి ఏపీ లో కలిసిన 7 ముంపు మండలాల మున్నూరు కాపు కుటుంబ సభ్యుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చయాలని సమావేశం తీర్మానం చేసింది.

బీసీ రిజర్వేషన్ అంశంపై న్యాయపరమైన అంశాలను సమీక్షించడం కోసం సీనియర్ న్యాయవాదులతో ఒక సబ్ కమిటి ని వేసి వారి ఆలోచన తో జే ఏ సి కార్యాచరణ చేపట్టాలని నిర్ణయం సమావేశం నిర్ణయించింది.

ఈసామావేశం లో ఉద్యమ జే ఏ సి నాయకులు ముత్యాల రామదాసు, ఆకులశ్రీనివాస్, నీలిబండ్ల రాజు,కోటా శ్రీనివాస్, ఓతుకోలు మార్కండేయులు,రాధా రంగా మిత్రమండలి సుంకర సాంబశివరావు,ఎమ్ నాగేశ్వరరావు,గంటా సాయి వరప్రసాద్, కాపునాడు నాయకులు గళ్ళ సుబ్రహ్మణ్యం, రాయలసేన ఈశ్వర్,రొక్కం శివశంకర్,బండ్రెడ్డి రవి, అంజిబాబు, కంది నాయుడు, చలమలశెట్టి కోటేశ్వర రావు,కె ధర్మారావు, బశెట్టి ప్రసాద్,సంకటి లక్ష్మణరావు,లంక రాంబాబు, రమేష్ ,ఆర్జా పాండురంగారావు,పంచకర్ల రాంబాబు,మరియు సంఘాల నాయకులు పాల్గొన్నారు

# రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4 లక్షల 58 వేల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

**సొంత ఇల్లు ఆత్మ గౌరవాన్ని పెంపొందిస్తుంది**

**ఇండ్లు లేకుండా ఏ ఒక్కరు ఉండకూడదు అన్నది ప్రభుత్వ లక్ష్యం**

**భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏటా 12 వేల సాయం**

**తెలంగాణ డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క**



ముదిగొండ మండలం జులై 6 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశలో 4 లక్షల 58వేల నిర్మాణం చేపట్టడం జరిగిందని డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3500 మంజూరు చేయడం జరిగిందని ఒక్కో ఇంటికి రూ. 5 లక్షలు కేటాయించామన్నారు రాష్ట్రంలో ఇండ్ల నిర్మాణం కోసం రూ. 22,500 కోట్లను కేటాయించామని తెలిపారు .ఇందిరమ్మ రాజ్యం వస్తేనే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలు పెద్ద ఎత్తున ఆలోచించి ప్రజా ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని, వారు ఆశించినట్టుగా ఇండ్లు వచ్చిన లబ్ధిదారులకు అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నాను అన్నారు. గతంలో పాలన చేసిన ఒకాయన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని చెప్పి ఏ ఒక్కరికి ఇల్లు ఇవ్వలేదని విమర్శించారు. ఇల్లు కట్టుకోవడం అనేది ఆత్మగౌరవానికి ప్రతీక అని, అయితే సంపాదన సరిపోక ఇల్లు కట్టుకోలేక, కుటుంబ సభ్యులకు ఆ బాధను చెప్పుకోలేక మదన పడుతుంటారని, ఇది గమనించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను పెద్ద ఎత్తున కేటాయించింది అని పేర్కొన్నారు. తొలి ఏకాదశి రోజు వడ్డీ లేని రుణాలను అందించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 25 వేల కోట్లను కేటాయించిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను ఇవ్వడంలో నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ఈ 5 సంవత్సరాల లో 1 లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలను మహిళలకు అందజేసి ప్రతి ఒక్కరిని కోటీశ్వరులను చేస్తామన్నారు ప్రతి ఎస్సీ, ఎస్టీ బీసీ,ఓసి విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ప్రతి నియోజకవర్గంలో నిర్మిస్తున్నామని విద్యార్థులు ఆ పాఠశాలల్లో ప్రపంచంతో పోటీ పడాలని ఆకాంక్షించారు. ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని కూలీలకు ప్రతి ఏటా 12 వేల రూపాయలు అందజేస్తున్నామన్నారు. హాస్టల్లో మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచామని,ఉన్నత విద్యను అభ్యసించే వారికి ఫీజు రియంబర్స్మెంట్ అందిస్తున్నామన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో 56 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని మరొక 30 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. సోలార్ విద్యుత్ కోసం 12,500 కోట్లను కేటాయించామని, దీంతో సోలార్ పంప్ సెట్ లతో పాటు డ్రిప్ అందజేస్తామని ఇందుకోసం ప్రణాళికలను సిద్ధం చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంవత్సర కాలంలోనే 1 లక్ష కోట్లతో ప్రజలకు సంక్షేమ పథకాలను అందించామన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రణాళికలతో ముందుకు సాగుతుందని ఈ ప్రభుత్వం ఎవరికీ భయపడదని స్పష్టం చేశారు. ప్రజలకు ఏ అవసరం ఉన్నా ప్రభుత్వం ముందుండి ఆదుకుంటుందని తెలిపారు. అధికారం అనేది బాధ్యత అని ఆయుధం లాంటిదని ప్రజల అవసరాలను తీర్చడం కోసం ఈ బాధ్యతను ఉపయోగిస్తామని పేర్కొన్నారు. మహిళనులకు ఉచితంగా బస్సు ప్రయాణం కోసం తమ ప్రభుత్వం ఇప్పటికే 6000 కోట్లను ఆర్టీసీకి చెల్లించిందని తెలిపారు. బస్సులో ఉచితంగా ప్రయాణించడం వల్ల మహిళలకు డబ్బులు ఆదా అవుతాయని ఆ డబ్బులు ఆయా కుటుంబాలకు ఉపయోగపడతాయని ఆలోచనతోనే కాంగ్రెస్ ప్రభుత్వంప్రజల సంక్షేమం కోసం అనేక పథకాల కోసం వేల కోట్లను ఖర్చు చేస్తుందన్నారు. తాను పాదయాత్ర చేసిన సమయంలో వృద్ధులు, వితంతులు రైతులు, విద్యార్థులు, మహిళలు కలిసి తమ కష్టాలను చెప్పుకున్నారని, వారు చెప్పుకున్న కష్టాలన్నీటిని తాను రాసి పెట్టుకున్నాను అన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పి వారికి భరోసా ఇచ్చానని,కాంగ్రెస్ ప్రభుత్వ ము అధికారంలోకి వచ్చిన తర్వాతవారి సమస్యలను పరిష్కరిస్తున్నామని అన్నారు. పాదయాత్ర సమయంలో తనను కలిసిన ప్రియాంక అనే ఒక బాలిక ఇల్లు లేదని కన్నీరు పెట్టుకుని, ఆ బాలిక కుటుంబానికి కూడా ఇల్లులు కేటాయించామని అన్నారు.

## హుజురాబాద్ డివిజన్ ఎస్సీ హాస్టల్స్‌లో ఈ విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభం

**ఉచిత విద్య, అన్ని సౌకర్యాలు - సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ఎం. విజయ్ పాల్ రెడ్డి**



హుజురాబాద్ జూలై 6 (వాయిస్ టుడే) : హుజురాబాద్ డివిజన్‌లోని ఎస్సీ వసతి గృహాల్లో 2025-26 విద్యా సంవత్సరానికిగాను ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ఎం. విజయ్ పాల్ రెడ్డి వెల్లడించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన ఎస్సీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ హాస్టళ్ళలో ఉచిత విద్య, భోజన వసతితో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టం చేశారు.

**అందుబాటులో ఉన్న ఖాళీలు:** ప్రీ-మెట్రిక్ హాస్టల్స్ (3వ తరగతి నుండి 10వ తరగతి వరకు): హుజురాబాద్: బాలురు - 71, బాలికలు - 78, జమ్మికుంట: బాలురు - 35, బాలికలు - 82 వావిలాల: బాలురు - 88,వీణవంక: బాలురు - 70,

రేకొండ: బాలురు - 77, చిగురుమామిడి: బాలురు - 81, నుస్తులాపూర్: బాలురు - 72,

ఇందుర్తి: బాలురు - 78, తిమ్మాపూర్: బాలికలు - 215,పోస్ట్-మెట్రిక్ హాస్టల్స్ (కాలేజీ విద్యార్థులు):

హుజురాబాద్: బాలురు - 170, జమ్మికుంట:బాలికలు - 130,

**కల్పించే సౌకర్యాలు, ప్రత్యేకతలు:**

ఈ హాస్టల్స్‌లో చేరిన విద్యార్థులకు ఉచిత భోజన వసతితో పాటు నోట్‌బుక్స్, నాలుగు జతల దుస్తులు, బెడ్‌షీట్, కార్పెట్, షూస్, స్కూల్ బ్యాగులు, స్టడీ మెటీరియల్స్ అందిస్తారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించబడుతుంది. ఇందులో ఉదయం రాగి జావ/పాలు/పండ్లు, టిఫిన్, సాయంత్రం స్నాక్స్ ఉంటాయి. వారానికి రెండుసార్లు (గురువారం, ఆదివారం) చికెన్ లేదా బగారా అన్నం అందిస్తారు. రాత్రి భోజనంలో అన్నం, ఆకుకూరలు/కాయగూరలు, పప్పు, రసం, మజ్జిగ, ఉడికించిన గుడ్డు ఉంటాయి.

అదనంగా, విద్యార్థులకు బంకర్ బెడ్స్, ప్లేటు, గ్లాసు, ట్రంక్ పెట్టె, దుప్పట్లు, పరుపు, దిండు, స్పోర్ట్స్ షూ, స్కూల్ షూ ఉచితంగా అందజేస్తారు. కాస్మెటిక్ ఛార్జీల కింద బాలురకు నెలకు రూ. 150-200, బాలికలకు నెలకు రూ. 175-275 చెల్లిస్తారు.

**అదనపు తరగతులు, ఇతర సౌకర్యాలు:**

పదవ తరగతి విద్యార్థులకు సైన్స్, గణితం, ఆంగ్లం, హిందీ సబ్జెక్టులలో ట్యూటర్లచే ప్రత్యేక తరగతులు, స్టడీ మెటీరియల్స్ అందిస్తారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీలు, స్పోర్ట్స్ మెటీరియల్, టీవీ వంటి సౌకర్యాలు కూడా అందుబాటులో ఉంటాయి. విద్యా సంవత్సరంలో ఉచిత విజ్ఞాన విహారయాత్రలు కూడా నిర్వహిస్తారు.

దరఖాస్తు విధానం:

దరఖాస్తు చేసుకునే విద్యార్థులు 4 ఫోటోలు, ఆదాయ ధృవీకరణ పత్రం, బోనఫైడ్ (ఒరిజినల్), ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, రేషన్ కార్డు జిరాక్స్, బ్యాంకు అకౌంట్ జిరాక్స్ సమర్పించాలి.

మరిన్ని వివరాల కోసం హుజురాబాద్ డివిజన్ సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ఎం. విజయ్ పాల్ రెడ్డిని 9399957766 నంబర్‌లో సంప్రదించవచ్చు అని తెలియజేశారు.

## ఘనంగా జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ జన్మదిన వేడుకలు




జమ్మికుంట జూలై 6 (వాయిస్ టుడే): ఆదివారం కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ జన్మదినం సందర్భంగా వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మిత్రుల సమక్షంలో కాలేజ్ రోడ్డులో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుంకరి రమేష్ రానున్న రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిని రవి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు, వడ్లకొండ రమేష్, పాతకాల అనిల్, బొమ్మినేని అజయ్, మునిగంటి రాకేష్, వడ్లూరి కిషోర్, మహేశ్ ప్రణయ్, పాతకాల సదానందం, అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

### నిద్రిస్తూ నివసిస్తే నిందెలు మోస్తరు నిద్రలేసి నినదిస్తే నిప్పులైతరు.

నటిస్తూ జీవిస్తే నవ్వుల పాలైతరు
జీవిస్తూ జీవిస్తే జీవితాంతం పాసైతరు
ఏడుస్తూ కూసుంటే ఎగతాళి ఐతరు
ఎదురిస్తూ నిలబడితే ఏదైనా సాధిస్తరు
నావల్ల ఐత లేదు అంటే నష్టపోతరు
నేను చేసిచూపిస్తా అంటే లాభ పడతరు
అలిగి కూసుంటే నలిగి పోతరు
తిరగబడి నిలబడితే ఎలిగి పోతరు
ప్రశ్నిస్తూ సాగితే ఫలితం చూస్తరు
సోమరివై కుసుంటే శూన్య మైతరు
నిద్రిస్తూ నివసిస్తే నిందెలు మోస్తరు
నిద్రలేసి నినదిస్తే నిప్పులైతరు
జీవితం గింతే అనుకుంటే గింతే
జీవితం ఎంతో ఉందనుకుంటే ఎంతో
విశ్వాసం ఉంటే విజయమే
విశ్వాసం కోల్పోతే అపజయమే
మనుగడ మహా కావ్యం
మరణం మరీ తథ్యం
తెలుసుకో తెలివి పెంచుకో
తెచ్చుకో చేతల్లో చైతన్యం నింపుకో.



**అనపురం రమేశ్ గౌడ్ ఎంఏ**

– సైదాపూర్: (వాయిస్ టుడే)



## మెరుగైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు, జులై 6 వాయిస్ టుడే : గ్రామీణ ప్రాంతాల చిన్నారులను అందించే మెరుగైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ కె. రాజేందర్ రెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణంలోని హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు ఎదురుగా పిల్లల వైద్యులు డాక్టర్ రమణారెడ్డి కోమటిరెడ్డి, డాక్టర్ హరిత రెడ్డి ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ చక్ర పిల్లల హాస్పిటల్ ను ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని చిన్నపిల్లల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని,గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, డాక్టర్ యాదగిరి రెడ్డి, డాక్టర్ సురేష్ నాయక్, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, నాగిరెడ్డి,పాకాల వెంకట్ రెడ్డి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సేవాతరుణి ఆధ్వర్యంలో హమాలీలకు రెయిన్ కోట్స్ పంపిణీ

తొర్రూరు, జులై 6 వాయిస్ టుడే : అవసరాలకు అనుగుణంగా సేవ చేయడమే లయన్స్ క్లబ్ సేవా తరుణి లక్ష్యం అని లైన్స్ క్లబ్ అధ్యక్షులు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో హమాలీలకు వర్షాకాలంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఆదివారం వారికి రైన్ కోట్ పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నార్తులకు లకు అవసరార్థులకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ సేవా తరుణి యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. హమాలీల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారు నిరంతరం పనిచేయడం ద్వారానే కుటుంబాలను పోషించుకుంటూ మరియు అవసరాలకు వినియోగదారులకు వ్యాపారస్తులకు నిరంతరం ఉపయోగపడుతున్న వారిని దృష్టిలో పెట్టుకొని వర్షాకాలంలో తడిచి ఇబ్బందులు పడకుండా పనులు ఆగకుండా ఉండేందుకు వారికి రైన్ కోట్స్ పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి, సెక్రటరీ కూన పద్మావతి, ట్రెజరర్ వేముల మంజుల, అనుమాండ్ల మోహన్ రెడ్డి, రాజ సుకన్య, ఉమారెడ్డి హమాలీలు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

తొర్రూరు, జులై 6 వాయిస్ టుడే : బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి వేడుకలను ఆదివారం మండలంలోని పాలకేంద్రం సెంటర్ లో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించి ఘనంగా జరుపుకున్నారు.దళితరత్న సోమారపు ఐలయ్య అధ్యక్షత జరిపారు. ఈ సందర్భంగా దళిత రత్న గుండాల నర్సయ్య, తొర్రూరు ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య లు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఎంతో చురుకైన పాత్ర వహించి ఉద్యమంలో పాల్గొన్నారని, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో అనేక శాఖలను 30 సంవత్సరాల పైగా సేవలు చేసి ఈ దేశానికి ఎంతో పేరు ప్రతిష్టలు తెచ్చారని అన్నారు. దళిత బహుజనుల హక్కుల కొరకు చట్టసభలలో ఎన్నో పోరాటాలు చేసి ఉద్యమాలు చేసి హక్కులను కాపాడాడని, దళిత బహుజనుల రాజ్యాధికార దిశగా పయనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాదవ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు బత్తుల యాకయ్య,టియుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధారావత్ కిషన్ నాయక్, వివిధ సంఘాలు, పార్టీల నాయకులు రాయిశెట్టి వెంకన్న, పోసాని సంతోష్, రాయిశెట్టి ఉపేందర్, బంధు వెంకన్న, కుంట కుమ్ము బిక్షపతి, ఈదురు రమేష్, గుండాల రంజిత్, ప్రవీణ్ కుమార్, మంద యాకమల్లు, బచ్చలి వెంకన్న, బంధు వెంకన్న, దండే నర్సయ్య, బంధు రాములు, వడ్లకొండ ఐలయ్య, బందు రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దును ఢీ కొట్టిన వందేభారత్ ఎక్స్ ప్రెస్

వాయిస్ టుడే, కాజీపేట: విశాఖపట్నం నుండి సికింద్రాబాద్ వైపు వెళ్లే వందేభారత్ ఎక్స్ ప్రెస్ కు ఆదివారం పెను ప్రమాదం తప్పింది. విశాఖపట్నం నుండి సికింద్రాబాద్ కు బయలుదేరిన వందేభారత్ రైలు మహబూబా బాద్ జిల్లా తాళ్లపూసపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోకి రాగానే అప్ లైన్ లో 428/11 వద్ద ఎద్దును వేగంగా ఢీకొట్టింది. ఎద్దును ఢీ కొట్టిన కారణంగా రైలు కొన్ని నిమిషాల పాటు నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న రైల్వే సిబ్బంది వెంటనే స్పందించి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఎద్దు ను తొలిగించారు. ఎద్దును బలంగా ఢీకొట్టడంతో రైలు ఇంజన్ ముందు భాగం(క్యాటిల్ గాడ్) విరిగిపోయింది. ఎద్దును తొలగించిన తరువాత రైలును అధికారులు పంపించారు.



## ఆబాది జమ్మికుంటలో ఘనంగా బీరప్ప బోనాలు

జమ్మికుంట జూలై 6 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణంలోని ఆబాది జమ్మికుంటలో బీరప్ప కులస్తులు, కురుమ గొల్లలు బీరప్ప బోనాలను పురవీధుల గుండా డప్పు సప్పులతో బీరప్ప దేవాలయం చేరుకుని చలోజి చేతుల మీదగా మొక్కులు అర్పించి గొర్రె పొడేళ్ళను కోసి బోనాలను అర్పించారు. ఈ సందర్భంగా కుల పెద్దలు మాట్లాడుతూ బీరప్ప దేవుని కుల దైవంగా పూజిస్తూ ఏకాదశి రోజున బీరప్పకు మొదట పండగల బోనాలు అర్పిస్తాము. సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు బాగుండేలా మమ్మల్ని చల్లగా చూడాలని ఆ దేవుని వేడుకుటాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కులస్తులు, పెద్దలు, మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొనీ బీరప్ప బోనాలు అర్పించి నైవేద్యం సమర్పించడం జరిగింది.

## పూరి గొంతులో ఇరుక్కుని యువకుడు మృతి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జులై 6: (జడ్చర్ల )రాజాపూర్ మండల్ తిర్మ లాపూర్ గ్రామంలో లో ఘటనగొంతులో పూరి ఇరుక్కుని ఓ యువకుడు మృతిచెందిన ఘటన తిర్మ లాపూర్ లో ఆదివారం ఉదయం ఖానాపూర్ గ్రామానికి చెందిన బ్యాగరి కుమార్ (25) తిర్మలాపూర్ కు చెందిన ఓ రైతు వద్ద పాలేరుగా పనిచేస్తున్నాడు. ఆదివారం ఉదయం పొలం వద్ద తన వెంట తెచ్చుకున్న పూరీలు తింటుండగా ఒక్కసారిగా గొంతులో ఇరికింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు

## పసిపాప హత్యపై న్యాయవాది ఆకుల మానస ఖండన



కోరుట్ల.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జులై.6: కోరుట్ల పట్టణంలోనీ అన్యం పుణ్యం తెలియని ఐదేళ్ల పసిపాప ఆకుల హితీక్షను హత్య చేసిన ఘటనపై మెట్ పల్లి కి చెందిన యువ న్యాయవాది ఆకుల మానస తీవ్రంగా స్పందించారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.. చిన్నారిపై పాశవికంగా దాడిచేసిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి అమానుష సంఘటనలు మళ్లీ జరగకుండా పోలీసులు శాశ్వత చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం,బాధిత కుటుంబ సభ్యులైన ఆకుల రాము కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు

## తోడికోడలు మీద కోపంతో చిన్నారి హత్య



కోరుట్ల.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి.జులై 6: జగిత్యాల్ జిల్లా కోరుట్ల పట్టణంలోని జరిగిన చిన్నారి హత్య కేసును పోలీసులు ఛేదించారు. సొంత పిన్ని మమతనే చిన్నారి హితీక్ష (5)ను హతమార్చినట్లు సీపీటీవీ ఫుటేజ్ ద్వారా తేల్చారు. తోడికోడలు మీద కోపంతోనే మమత ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఆడుకుందామని చెప్పి చిన్నారిని బాత్రూంకు తీసుకెళ్లిన మమత కత్తితో పొడిచి హత్య చేసింది. అనంతరం ఏం తెలియనట్లు కుటుంబ సభ్యులతో కలిసి ఏడ్చింది.



## ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జులై 6 : జడ్చర్ల/నవాబుపేట్ మండలం అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఆదివారం తెలంగాణ వీరుడు పండగ సాయన్నం జయంతి సందర్భంగా ఆదివారం ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలను జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు , ఎం. నర్సింలు రాజు పటేల్, లక్ష్మయ్య, అర లింగం, నర్సింహులు, కోట్ల రాజేష్, కుమార్ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇళ్ళు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





భద్రాద్రి కొత్తగూడెం, (వాయిస్ టుడే) జూలై 6: గుడి లేని ఊరు ఉంటుందేమో కానీ ఏ గూడానికి, ఏ తండాకు, ఏ మారుమూల గ్రామానికి వెళ్లినా ఇందిరమ్మ ఇల్లు మాత్రం ఉంటుందని, అది ఇందిరమ్మ ప్రభుత్వ గొప్పతనమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో సుజాత నగర్, చుంచుపల్లి, లక్ష్మిదేవిపల్లి, పాల్వంచ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ లతో కలిసి పంపిణి చేశారు. అనంతరం లక్ష్మీదేవిపల్లి మండలం సీతారాంపురం వాగుపై కోటి రూపాయల వ్యయంతో హైలెవల్ బ్రిడ్జి, బంగారుచెలక చింతపెంటి గూడెం పారేటివాగుపై నాలుగు కోట్ల రూపాయల డీఎంఎఫ్టి నిధులతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతు గత పది సంవత్సరాలు పాలించిన నాయకులు 8 లక్షల 19 వేల కోట్ల అప్పులు చేశారని వాటికి వడ్డీలు కడుతూనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో కొన్ని అమలు చేశామని రాబోయే రోజుల్లో మిగిలిన పథకాలు అమలు చేస్తామన్నారు. అర్హులైన వారికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు సన్న వడ్లకు 500 బోనస్, రేషన్ కార్డుకు సన్నబియ్యం లాంటి సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాన్నారు. కొద్దిరోజుల క్రితమే అర్హులైన రైతులందరీ ఖాతాల్లో ఎకరానికి రూ. 12వేల చొప్పున తొమ్మిది వేల కోట్ల రూపాయలు వేయడం జరిగిందన్న ఆయన ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, పెద్ద బాబు, కోనేరు చిన్ని, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, ట్రైని కలెక్టర్ సౌరబ్ శర్మ, అదనపు కలెక్టర్ విద్యా చందన, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములు, రైల్వే, టెలికాం, ఆర్టీఐ బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బోదాసు కనకరాజు, బాదర్ల జోషి, ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, మైనారిటీ జిల్లా కార్యదర్శి ఎండి గౌస్ పాషా, కాంగ్రెస్ నాయకులు బాలపాసి, తలుగు అనిల్, పరమేష్ యాదవ్, పోస్ట్ ఆఫీస్ వాసు , కేకే శ్రీను, సుజాతనగర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కున్సోత్ కిషన్, పూనెం శ్రీనివాస్, బండా వెంకటేశ్వర్లు, అఫ్సర్ ఖాన్, అయూబ్ ఖాన్, కూచిపూడి జగన్, ఐకి సత్యనారాయణ, మహిళ కాంగ్రెస్ నాయకురాళ్లు వాణిరెడ్డి, హైమావతి, జోగు రమాదేవి, యూత్ కాంగ్రెస్ నాయకులు గులాం మతిన్, కసనబోయిన రామ్మూర్తి, పాల సత్యనారాయణ రెడ్డి, సాయి, ప్రణయ్, మతిన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడి భూమి శంకుస్థాపన

### పూజలో పాల్గొన్న మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్.

వాయిస్ టుడే న్యూస్, జూలై 06 బోడుప్పల్ : ఆదివారం మేడ్చల్ నియోజకవర్గం, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ లో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడి యొక్క ఇంటి నిర్మాణ భూమి శంకుస్థాపన చేసిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ వారితో పాటు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, స్థానిక మాజీ కార్పొరేటర్ సుమన్ నాయక్, కంటెస్టెడ్ కార్పొరేటర్, 21వ డివిజన్ ఇంచార్జ్ జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాత.. నాసిరకంతో గుండెకోత

పెనుబల్లి: భవిష్యత్తులో లాభపడతామని ఆలోచించిన రైతులు ఆయిల్‌పాం సాగు చేపట్టారు. మొదట్లో ప్రభుత్వం పంపిణీ చేసిన మొక్కలు నాలుగేళ్ల తర్వాత మంచి కాపు కాశాయి. శ్రమ, పెట్టుబడి తక్కువగా ఉండటంతో పాటు దిగుబడి రావడం, ధర ఉండటంతో రైతులు సంతోషించారు. రెండు దశాబ్దాల క్రితం రూ.2 వేలున్న టన్ను గెలల ధర ప్రస్తుతం రూ.18,700ల వరకు చేరటంతో రైతుల్లో ఆసక్తి పెరిగింది. దీంతో జిల్లాలో క్రమంగా సాగు విస్తీర్ణం పెరుగుతూ ప్రస్తుతం 35వేల ఎకరాలకు చేరింది. వేంసూరు మండలమూ ఇందులో భాగమైంది. ఇదే క్రమంలో రైతులకు పంపిణీ చేసిన రాయితీ మొక్కల్లో సుమారు 500 నాసిరకం మొక్కలు రావడంతో బాధితులు తీవ్రంగా నష్టపోయారు. వేంసూరు మండలం యర్రగుంట, యరసానివారి బంజర్ తదితర గ్రామాల్లో నష్టపోయిన రైతులపై 'ఈనాడు-ఈటీవీ' కథనం.

### ఎలాంటి పరీక్షలు చేయకుండానే..

ఎన్నో పరిశీలనలు, నిర్ధారణలు అయ్యాకే మొక్కలు పంపిణీ చేస్తుందని రైతుల నమ్మకం. కానీ వేంసూరు మండలంలో 2016 తర్వాత అందించిన సుమారు 500 ఆయిల్‌పాం మొక్కలు నాసిరకం వచ్చాయి. నాలుగేళ్లు పెంచినా నాణ్యమైన గెలలు రాక నష్టపోయామని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులను సంప్రదిస్తే వాటి స్థానంలో కొత్తవి పంపిణీ చేశారు. కొత్తగా ఇచ్చిన మొక్కలను నాటినా అవి కూడా ఎదుగుదల లేకపోవడంతో భూమిలో నుంచి బయటకు రాలేదు. రైతుల విజ్ఞప్తి మేరకు ఆయిల్‌ఫెడ్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి బాధిత రైతుల తోటలను పరిశీలించారు. విచారం వ్యక్తం చేశారే తప్ప పరిహారం అందిస్తామని హామీ ఇవ్వలేదు. ఎకరంలో 10 మొక్కలు నాసిరకం వస్తే.. ఆయిల్‌పాం సాగు 20 ఏళ్ల జీవితకాలంలో రూ.16లక్షల ఆదాయం నష్టపోతామని రైతులు వాపోతున్నారు. పరిహారం చెల్లించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరుతున్నారు.

# నాలుగు లేబర్ కోడ్లు వెంటనే రద్దు చేయాలి

## సాయిబాబు సిఐటియు జాతీయ కోశాధికారి




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 6 : కార్మిక హక్కులను కాపాడే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులను బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్లు తెచ్చిందని వాటిని వెంటనే రద్దుచేయాలని ఆయన డిమాండ్ చేశారు యునైటెడ్ ఎలెక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్(యూ ఈ ఈయు సి ఐ టి యు దొడ్డా రవికుమార్ అధ్యక్షతన జరిగిన విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగు లేబరుకోడ్లు కార్మికులకు వురితాళ్ళని ఒకవైపు ప్రబుత్వరంగాన్ని ప్రయివేట్ వాళ్లకు దారదత్తం చేస్తూ మరోవైపు కార్మిక హక్కులను కాల రాస్తున్నారని 2020 ఎలెక్ట్రిసిటీ సవరణ చట్టం తో పంపిణీ వ్యవస్థను మొత్తాన్ని ప్రయివేట్ వ్యక్తులకు కట్టబెట్టే కుట్రలు చేస్తున్నారంటూ ఆయన విమర్శించారు దాన్ని అమలు చేయడానికి స్మార్ట్ మీటర్లు అమర్చే పని ఇప్పటికే ఆంధ్రాలో మొదలయిందనిని తెలంగాణాలో సన్నాహాలు మొదలు పెట్టారని దానికి అనుగుణంగానే ప్రభుత్వ కదిలకలు ఉన్నాయని ఆయన అన్నారు ప్రభుత్వరంగంలో ఉన్న విద్యుత్ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతికార్మికుడిపై, ప్రజలపై ఉన్నదని దానికోసం జులై 9 న జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని ప్రభుత్వాలకు కార్మిక శక్తిని చూపించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ పాల్గొని మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతులు కార్మికుల పొట్టగొడుతూ వ్యవసాయాన్ని కూడా కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్రలు చేస్తూ మూడు వ్యవసాయ చట్టాలు తెచ్చారని వీరోచితంగా 400 రోజులు పైబడి ఢిల్లీని దిగ్బందించి పోరాడి వాటిని రద్దు చేసుకున్నారని అదే స్ఫూర్తితో కార్మికులు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నవరపు కనకయ్య సిఐటియు పట్టణ కన్వీనర్ కె సత్య, యు ఇ ఈ యు రాష్ట్ర నాయకులు ఏ నరసింహారావు, సిహెచ్ ముసలయ్య, టి కృష్ణమూర్తి గడ్డం నాగరాజు ఎస్ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.